# ఆలోచించి అడుగెయ్ సోదరా...

| | | | |
|---|---|---|---|
| పల్లవి : | ఆలోచించి అడుగెయ్ సోదర | | |
| | పరిశుభ్రతే మన ఆయువుపట్టు | ..2.. | |
| | ఆరోగ్యం మనదవ్వాలంటే | | |
| | చేతి శుభ్రతే మరి ఒట్టు | ..2.. | ..ఆలోచించి.. |
| చరణం: | ఆరుబయట మల విసర్జనంటే | | |
| | రోగాలకు అది తొలిమెట్టు | ..2.. | |
| | చేతులు శుభ్రం చేసుకోకుంటే | | |
| | డయేరియా నీకే వచ్చు | ..2.. | |
| | మల విసర్జన చేసిన తర్వాత | | |
| | (మరుగుదొడ్డి వాడిన తర్వాత) | | |
| | చేతులు సబ్బుతో కడగాలి | ..2.. | |
| | శుభ్రమైన చేతులలోనే | | |
| | దమ్ము ఉందని తెలియాలి | ..2.. | ..ఆలోచించి.. |
| చరణం: | ఇంటింటికీ ఉండాలండీ | | |
| | మరుగుదొడ్డి తప్పనిసరిగా | ..2.. | |
| | ప్రతి ఒక్కరూ వాడాలండీ | | |
| | మరుగుదొడ్డి తప్పనిసరిగా | ..2.. | |
| | ఆరోగ్యంగా ఉండడానికి | | |
| | మరుగుదొడ్డి తప్పనిసరిరా | ..2.. | |
| | స్వచ్ఛ భారత్ నిజమవడానికి | | |
| | మరుగుదొడ్డి తప్పనిసరిరా | ..2.. | ..ఆలోచించి.. |

రచన
వి.నాగమూర్తి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com